క్లుప్తంగా

కూరగాయల సాగుపై అవగాహన



కోయిల్‌కొండ: కేశ్వాపూర్‌లో శనివారం రైతులకు కూరగాయల సాగుపై కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ సహాయ అధికారి రవిశంకర్ అవగాహన కల్పించారు. ఈసందర్భంగా 30మంది రైతులకు ఐపీఎం కిట్స్‌ను పంపిణీ చేశారు. పలు సూచనలు సలహాలు అందించారు. సర్పంచ్ మొగులయ్య, రైతులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సును ప్రారంభించండి

కోయిల్‌కొండ: కోడూర్, రాంచంద్రపూర్, మణికొండ, పేర్కివీడు, రాజునాయక్‌తాండ, కేశ్వాపూర్‌గేటు వరకు ఆర్టీసీ బస్సులను ప్రారంభించాలని ఆయా గ్రామాల ప్రజలు శనివారం మహబూబ్‌నగర్‌లో అధికారులకు వినతిపత్రం సమర్పించారు. రామునాయక్, దశరథ్, హనుమంతు, లిబియానాయక్, డిక్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

గండేడ్: వెన్నాచేడ్ సబ్‌స్టేషన్ పరిధిలో ఆదివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుందని గండేడ్ ఏఈ శ్రీకాంత్ తెలిపారు. నేషనల్ హైవే విస్తరణలో భాగంగా స్తంభాల షిఫ్టింగ్ నేపథ్యంలో ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు సరఫరా పూర్తిగా నిలిపివేస్తామన్నారు. ప్రజలు సహకరించాలని కోరారు.

కార్యకర్త కుటుంబానికి ఆర్థికసాయం

భూత్పూర్: తాటిపర్తికి చెందిన బీఆర్‌ఎస్ మాజీ అధ్యక్షుడు సత్తయ్య ఇటీవల మృతి చెందడంతో శనివారం బాధిత కుటుంబాన్ని నాయకులు పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి రూ. 10వేలు ఆర్థికసాయం పంపించగా గ్రామ అధ్యక్షుడు మిట్ట పర్వతాలు, నాయకులు లవయ్య, బాలరాజ్, తిరుపతయ్య, వెంకటేష్ తదితరులు బాధిత కుటుంబానికి అందజేశారు.

స్నేహితుడి కుటుంబానికి..

అడ్డాకుల: చిన్నమునుగల్‌ఛేడ్‌కి చెందిన నర్సింహ ఏడాది క్రితం మృతి చెందడంతో అతడి చిన్ననాటి స్నేహితులు రూ.75వేలను పోగు చేసి అతడి భార్య, కుమార్తెల పేరున పోస్టాఫీస్‌లో డిపాజిట్ చేశారు. తాజాగా మరో రూ.10వేలను శనివారం బాధితకుటుంబానికి అందజేశారు. వెంకట్‌సాగర్, దేవేందర్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, ఎండీ సాధిక్, నాగరాజు, చక్రపాణి, శ్రీనివాసులు, శ్రీకాంత్‌రెడ్డి, సుదర్శన్, ఖాజాబేగ్, అప్సర్ తదితరులు ఉన్నారు.

ఉచిత వైద్య శిబిరం వినియోగించుకోండి

మిడ్జిల్: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఆదివారం ఉదయం 8గంటలకు షారోన్ యోబు మెమోరియల్ చర్చి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నారు. నిర్వాహకులు రాజరత్నం మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు.



మహమ్మదాబాద్ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన క్రీడాప్రాంగణం బోర్డు



మంగంపేట్ తండాలో ..

బోర్డులు పాతారు.. చేతులు దులుపుకొన్నారు!

- తూతూ మంత్రంగా క్రీడా ప్రాంగణాలు
- కొన్నిచోట్ల స్థలాల సేకరణ చేయక పాఠశాల ఆవరణల్లోనే ఏర్పాటు

మహమ్మదాబాద్: గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులతో పాటు యువతను క్రీడల్లో ప్రోత్సహించేందుకు ప్రభుత్వం క్రీడా ప్రాంగణాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. కానీ ఉమ్మడి గండేడ్ మండల వ్యాప్తంగా ఆయాచోట్ల వాటి ఏర్పాటు పేరుకు మాత్రమేనని.. నిధులు వృథా చేశారని సర్వత్రా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. చాలా చోట్ల స్థల సేకరణ కూడా సరిగా చేయలేదు. కొన్నిచోట్ల కొత్త స్థలాలను వెతకడంలో విఫలమై తూతూమంత్రంగా పాఠశాలల ఆవరణల్లోనే క్రీడా ప్రాంగణాల బోర్డులు ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నారు. సాధారణంగా అయితే గ్రామాల్లో కొత్తగా స్థలాల పరిశీలన చేసి ప్లేగ్రౌండ్‌ను ఏర్పాటు చేసి క్రీడల కోసం అవసరమైన సౌకర్యాలు కల్పించాలి. అందుకోసం జాతీయ గ్రామీణ ఉపాధి నిధులను వినియోగించాలి. ఒక్కో గ్రామంలో రూ. లక్ష నుంచి రూ. రెండు లక్షల వరకు అవసరాన్ని బట్టి నిధులను ఉపయోగించి క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేయాలి. కానీ ప్రాంగణాల ఏర్పాటు ఆగమేఘాల మీద పూర్తి చేయాలన్న ఉన్నతాధికారుల ఒత్తిళ్లతో సర్పంచ్‌లు ఈజీఎస్ నిధులతో పనులు చేపట్టారు. అయితే ఇప్పటికీ కొన్నిచోట్లు చేపట్టిన పనులకు సంబంధించిన బిల్లులు రాలేదని పలువురు వాపోతున్నారు.

పాఠశాలల్లోనే బోర్డులు ఏర్పాటు

ఉమ్మడి గండేడ్ మండల పరిధిలోని 59 పంచాయతీల్లో ప్రతి గ్రామంలో 20 గుంటల్లో నూతనంగా ఒక క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేయాల్సింది. కానీ గండేడ్ మండలంలో 18 గ్రామాల్లో, మహమ్మదాబాద్ మండలంలో 13 గ్రామాల్లో మాత్రమే ప్రాంగణాలను ఏర్పాటు చేశారు. కొన్ని చోట్ల క్రీడా స్థలాలు ఉన్న పాఠశాలల్లోనే బోర్డులు పాతి చేతులు దులుపుకున్నారు. ఉమ్మడి మండలంలో ఐదారు గ్రామాల్లో మాత్రమే బయట స్థలాలను సేకరించి క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేశారు. ఇదిలా ఉంటే ప్రాంగణాల ఏర్పాటులో వినియోగించాల్సిన నిధులు ఆయా చోట్ల వృథా కావడంతో లక్ష్యం పక్కదారి పట్టిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇప్పటికైనా క్రీడా ప్రాంగణాల ఏర్పాటు, నిర్వహణ విషయంలో సరైన విధానాలు అవలంభించాలని పలువురు కోరుతున్నారు.

బిల్లులు రాలేదు...

గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేయాలని ఆగమేఘాల మీద ఆదేశాలు జారీ చేయడంతో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసేంత వరకు వెంబడించారు. కానీ తీరా సొంత డబ్బులు ఖర్చు చేసి పనులు చేశాక ఉపాధిహామీ నిధుల నుంచి బిల్లులు చెల్లించలేదు.
– గీతా, సర్పంచ్, మంగంపేట్ తండా

ప్రత్యేక స్థలాల్లో ఏర్పాటు చేయాలి

ప్రభుత్వం విద్యార్థులు, యువతకోసం గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న క్రీడా ప్రాంగణాలు ప్రత్యేక స్థలాల్లో ఏర్పాటు చేయాలి. కానీ కొన్నిచోట్ల పాఠశాలల ఆవరణల్లోనే ప్రాంగణాలను ఏర్పాటు చేసి నిధులు దుర్వినియోగం చేశారు. దీంతో నిధుల దుర్వినియోగం ప్రజాప్రతినిధులకు లాభం తప్ప యువతకు విద్యార్థులకు ఒరిగింది ఏమీ లేదు.
– సురేందర్ గౌడ్, గండేడ్

ఉన్నతాధికారులకు తెలిపాం



గ్రామాల్లో క్రీడాప్రాంగణాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు ఏర్పాటు చేయడంతో సర్పంచ్‌లపై ఒత్తిడి తీసుకువచ్చి పనులు చేయించాం. స్థలాలు లేని గ్రామాల్లో పాఠశాలల్లో మాత్రమే సరిపడా నిధులు ఉపయోగించి క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశారు. కొన్నిచోట్ల ఉన్న సమస్యలు, బిల్లులు రాని విషయం తదితరాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం.
– రూపేందర్‌రెడ్డి, ఎంపీడీఓ, గండేడ్

రెండేళ్లయినా.. కమీషన్ ఇవ్వలే!

- ఐకేపీ కొనుగోలు కేంద్రాల్లో పరిస్థితి..
- ఎదురు చూస్తున్న మహిళా సంఘాలు
- వడ్డీ కాజేయడం కోసం అధికారులు మభ్యపెడుతున్నారని ఆరోపణ



లింగంపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రం

నవాబుపేట: రెండు సంవత్సరాలుగా రైతుల ధాన్యం కొనుగోలుకు సంబంధించి రావాల్సిన కమీషన్‌ను ఇప్పటివరకు తమకు చెల్లించలేదని మహిళా సంఘాల వారు ఆరోపిస్తున్నారు. ఇదేమని అడిగితే అప్పుడూ.. ఇప్పుడూ అంటూ కాలం వెలదీస్తున్నారని చెబుతున్నారు. మండలంలో ఐకేపీ ద్వారా 9 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. అయితే ఆయా కేంద్రాల ఆధ్వర్యంలో ధాన్యం పూర్తిగా విక్రయించిగా సంఘాలకు రావాల్సిన కమీషన్ సివిల్ సప్లయి వారు విడుదల చేసినా ఐకేపీ అధికారులు మాత్రం సంఘాలకు అందించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని తెలుస్తోంది. దాదాపుగా రూ. 30 లక్షల వరకు చెల్లించాల్సి ఉందని సమాచారం. వీటిని ఖాతాల్లోనే ఉంచుకుని సంఘాలకు ఇవ్వకుండా వాటిపై వచ్చే వడ్డీని రెండేళ్లుగా అధికారులు కాజేస్తున్నట్లు ఆరోపణలు వినవస్తున్నాయి. కేవలం ఈ వడ్డీ కోసమే అధికారులు కమీషన్‌ను నిలుపుదల చేసి సంఘాల వారిని మభ్యపెడుతున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో కమీషన్ రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని మహిళా సంఘాల వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విషయంపై అధికారులను వివరణ కోరగా జిల్లా అధికారులకు సమాచారం అందించామని త్వరలో కమీషన్ డబ్బులు అందించేలా చూస్తామని చెబుతున్నారు.

కరాటే విద్యార్థులకు సన్మానం



పతకాలు సాధించిన విద్యార్థులతో అకాడమీ ప్రతినిధులు

మహబూబ్‌నగర్ క్రీడలు: హైదరాబాద్‌లో జరిగిన అంతర్జాతీయ మార్షల్ ఆర్ట్స్ కరాటే చాంపియన్‌షిప్‌లో జిల్లా కేంద్రానికి చెందిన కింగ్‌షోటోకాన్ కరాటే అకాడమీ విద్యార్థులు ప్రతిభచాటి పతకాలు సాధించినట్లు ఫౌండర్ మాస్టర్ జహంగీర్‌పాష ఖాద్రీ తెలిపారు. కటాస్ విభాగంలో మారియాబేగం, సూఫియాన్‌అలీ, మహ్మద్ అవేజ్, మహ్మద్ సాబేర్‌పాష బంగారు పతకాలు సాధించినట్లు వివరించారు. శుక్రవారం గాంధీ రోడ్డు స్కూల్ ఆవరణలో విద్యార్థులను సన్మానించారు. జిల్లా వాలీబాల్ సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి చెన్నవీరయ్య, కింగ్‌షోటోకాన్ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ జకీ, చైర్మన్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

మేనిఫెస్టో చిత్తశుద్ధితో అమలుచేయాలి



మాట్లాడుతున్న వెంకట్

మహబూబ్‌నగర్ న్యూటౌన్: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోను చిత్తశుద్ధితో అమలు చేయాలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు బి.వెంకట్ డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఉమ్మడి జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అన్నారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు టి.సాగర్ తదితరులు పాల్గొన్నారు.

11న మెగా క్రిస్మస్ వేడుకలు



పోస్టర్ల ఆవిష్కరణ

స్టేషన్ మహబూబ్‌నగర్: మహబూబ్‌నగర్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ఈనెల 11న జిల్లా కేంద్రంలోని ఎంబీసీ కళాశాల మైదానంలో మెగా క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తున్నట్లు అధ్యక్ష, కార్యదర్శులు ఎంఆర్.సుందర్‌పాల్, బీఎస్.పరంజ్యోతి తెలిపారు. వేడుకల పోస్టర్లను ఆవిష్కరించారు. హైదరాబాద్‌కు చెందిన ఇమ్మాన్యుయేల్ మినిస్ట్రీస్ అధినేత రెవరెండ్ జర్మియా ప్రసంగిస్తారని తెలిపారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డితో పాటు డాక్టర్ సామ్యుల్, రెవరెండ్ ఎస్.వరప్రసాద్ హాజరవుతారని తెలిపారు.

గ్యాస్ ఏజెన్సీల వద్ద బారులు



మెట్టుగడ్డ భారత్ గ్యాస్ ఏజెన్సీ వద్ద బారులు తీరిన జనం



పాత బస్టాండ్ వద్ద పెట్టిన నాట్ వర్కింగ్ బోర్డ్

మహబూబ్‌నగర్ రూరల్: కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టో భాగంగా రూ. 500లకే గ్యాస్ సిలిండర్ ఇస్తామని పేర్కొని.. మార్గదర్శకాలు విడుదల చేయడంతో లబ్ధిదారులు శనివారం జిల్లా కేంద్రంలో ఆయా గ్యాస్ ఏజెన్సీల తంబ్ ఇంప్రెషన్ కోసం బారులు తీరారు. రూ. 500లకే గ్యాస్ సిలిండర్ కోసం ఎదురుచూస్తున్నట్లు పలువురు తెలిపారు.

ఉచిత ప్రయాణం.. మహిళల సంతోషం



అడ్డాకులలో పథకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి



జడ్చర్లలో..

జడ్చర్ల టౌన్: రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో ఒకటైన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం శనివారం మధ్యాహ్నం పట్టణంలోని బస్టాండ్‌లో ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో పలువురు మహిళలు సంతోషం వ్యక్తం చేశారు. సోనియాగాంధీ, సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం సల్లంగుండాలన్నారు. జడ్చర్ల బస్టాండ్‌లో పథకాన్ని కాంగ్రెస్ మహిళా నాయకులు ప్రారంభించారు. ఇకపై ఎలాంటి చార్జ్ చెల్లించకుండా ప్రయాణం చేయాలని మహిళలకు సూచించారు. ఈ సందర్భంగా మహిళలు కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లక్ష్మమ్మ, నాగలక్ష్మి, స్వప్న, రాధిక, నిత్యానందం, బుక్క వెంకటేశం, కౌన్సిలర్ కుమ్మరి రాజు, మినాజ్, విజయభాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానంతరం జడ్చర్ల సీఐ రమేష్‌బాబు, ఎస్‌ఐ చంద్రమోహన్ సైతం ఉచిత బస్సు పథకం పర్యవేక్షించారు.

గండేడ్/మహమ్మదాబాద్: ఉచిత బస్సు సౌకర్యం మహిళలకు ఎంతో మేలు చేకూరుస్తుందని మాజీ ఎంపీపీ శాంతిబాయి పేర్కొన్నారు. శనివారం కాంగ్రెస్ నాయకులు మహమ్మదాబాద్ నుంచి పరిగి బస్సులో ప్రయాణించారు. ఎంపీటీసీ రాధిక తదితరులు ఉన్నారు.

మిడ్జిల్: మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభించారు. మాజీ జెడ్పీటీసీ రబ్బానీ, నాయకులు అల్వాల్‌రెడ్డి, గౌస్, సాయిలు, మల్లికార్జున్‌రెడ్డి, జంగయ్య, అశోక్, హరి తదితరులు పాల్గొన్నారు.

నవాబుపేట: ఉచిత బస్సును ప్రారంభించడంతో మండలంలో కాంగ్రెస్ నాయకులు సంబురాలు నిర్వహించారు. రాంచందర్, అజహర్, ఆంజనేయులు, కుమార్, దేపల్లి వెంకటేష్ పాల్గొన్నారు.

విస్తృత ప్రచారం ..

స్టేషన్ మహబూబ్‌నగర్: ప్రభుత్వం ఆరు గ్యారంటీల్లో ఒక్కటైన మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం సౌకర్యంపై మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు శనివారం జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో విస్తృత ప్రచారం చేపట్టారు. మహిళలకు దగ్గరకు వెళ్లి మహాలక్ష్మి పథకం గురించి వివరించారు. సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా అధ్యక్షురాలు వసంత, మాజీ జిల్లా అధ్యక్షురాలు బెక్కరి అనిత, సహజ, శ్రావణి, శారద, అమిత తదితరులు పాల్గొన్నారు.

బస్సులకు పూజలు

చిన్నచింతకుంట: అప్పంపల్లి, చిన్నచింతకుంట గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బస్సులకు పూజలు నిర్వహించారు. నర్సింహ, సీతన్న, శ్రీను, పాల్గొన్నారు.

అడ్డాకుల: ఆరు గ్యారెంటీలను సీఎం రేవంత్‌రెడ్డి తప్పక అమలు చేస్తారని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని అందించే పథకాన్ని శనివారం సాయంత్రం అడ్డాకులలో మాజీ ఎమ్మెల్యే సీతాదయాకర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు.

సంతోషంగా ఉంది



ఉచిత బస్సుప్రయాణం ప్రారంభించడం చాలా సంతోషంగా ఉంది. ఇక నుంచి నా బిడ్డలను చూడడానికి వెళ్లేందుకు డబ్బుల కోసం ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదు. ఇదివరకు ఒక్కోసారి డబ్బులు లేక వెళ్లలేక పోయేదాన్ని. ఇప్పుడైతే కొడిచర్లకు టికెట్ లేకుండా వెళ్తున్నా
–నిర్మలమ్మ, కొడిచర్ల

ప్రభుత్వానికి ధన్యవాదాలు



నేను మిడ్జిల్ మండలం వెలుగొమ్ములలో ఉంటా. హైదరాబాద్‌లో ఉంటున్న అమ్మను చూసేందుకు వెళ్తున్న. రాణిపేట నుంచి జడ్చర్ల బస్టాండ్ వరకు టికెట్ లేకుండానే వచ్చాను. ఇక్కడి నుంచి హైదరాబాద్ అలాగే వెళ్తా. బస్సులో లేడీస్‌కు టికెట్ ఫ్రీ అంటే ఎప్పుడు చేస్తారో అనుకున్నాం. కానీ త్వరగా ప్రారంభించినందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు.
–యాదమ్మ, వెలుగొమ్ముల

ఇట్లాగే కొనసాగించాలే

నేను మహబూబ్‌నగర్ నుంచి హైదరాబాద్ టీసీఎల్‌కు వెళ్తున్న. మహబూబ్‌నగర్ బస్టాండ్‌లో కొద్దిసేపు ఆగమని చెప్పి 2గంటల తర్వాత బస్సును వదిలారు. టికెట్‌లేకుండానే జడ్చర్ల వరకు వచ్చిన. ఉచిత ప్రయాణం నిజంగా ఎంతో బాగుంది. మాలాంటి వారందరికి ఎంతో లాభం. పథకాన్ని ప్రభుత్వం ఇట్లాగే కొనసాగించాలే.
–కమలమ్మ, ప్రయాణికురాలు



అప్పంపల్లిలో బస్సుకు పూజలు

వైభవంగా అయ్యప్పస్వామి పడిపూజ



జిల్లాకేంద్రంలో పడిపూజ



దేవరకద్రలో..

స్టేషన్ మహబూబ్‌నగర్: జిల్లా కేంద్రంలోని శ్రీనివాసకాలనీలోగల ధర్మశాస్త్ర ఆలయంలో శుక్రవారం వైభవంగా అయ్యప్పస్వామి పడిపూజ నిర్వహించారు. రఘుపతిశర్మ గురుస్వామి ఆధ్వర్యంలో కార్యక్రమం చేపట్టారు. మణికంఠ, సీమ నరేందర్, కమల్‌కాంత్, శ్రావణ్ శర్మ, రామేశ్వర్, సతీష్, అర్జున్, చంద్రశేఖర్, నగేశ్ శెట్టి, ఎం.రాజశేఖర్, రవీందర్‌గౌడ్, రాజశేఖర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

దేవరకద్ర: మండల కేంద్రంలోని ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం ఘనంగా అయ్యప్పస్వామి పడిపూజ నిర్వహించారు. మండలంలోని వందలాది మంది అయ్యప్పస్వామి మాలాధారులు, మహిళలు, పిల్లలు పూజలో పాల్గొన్నారు. దీంతో ఈ ప్రాంతమంతా అయ్యప్ప నామస్మరణతో మార్మోగింది.



సాయం అందిస్తున్న మురళీధర్‌గౌడ్

నిత్యాన్నదానానికి రూ. 25వేలు సాయం

భూత్పూర్: పట్టణంలోని మునిరంగస్వామి ఆలయం శ్రీ అయ్యప్ప సేవా సమాజం భూత్పూర్ వారి ఆధ్వర్యంలో మాలాధారుల కోసం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమానికి బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు టి. మురళీధర్ గౌడ్ రూ.25వేల ఆర్థికసాయం, క్వింటాలు బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా అయ్యప్ప భక్తులు ఆయనను సత్కరించారు. గురుస్వాములు వెంకట్ స్వామి, నవీన్, రఘు, మల్లేష్, వెంకటేశ్వర్‌రావు, శంకర్, బాబు తదితరులు పాల్గొన్నారు.

సోనియాగాంధీ జన్మదిన వేడుకలు



జిల్లా కేంద్రంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న నాయకులు



జిల్లాకేంద్రంలో..

సాక్షినెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా మండల కేంద్రాలు, గ్రామాలు, పట్టణాల్లో శనివారం సోనియా గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు.

జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో వేడుకల్లో టీపీసీసీ ఉపాధ్యక్షుడు ఒబేదుల్లా కొత్వాల్, నాయకులు వినోద్‌కుమార్, సీజే బెనహర్, ఎన్‌పీ వెంకటేశ్, అన్వర్ పాష, జహీర్ అఖ్తర్, వసంత, బెక్కరి అనిత, అమరేందర్‌రాజు, సిరాజ్ ఖాద్రీ, రాఘవేందర్‌రాజు, లక్ష్మణ్‌యాదవ్ పాల్గొన్నారు.

అప్పన్నపపల్లిలోని అనాథశరణాలయంలో కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు రాజేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు. మున్సిపాలిటీలోని 16వ వార్డులో జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ హక్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.

జిల్లా కేంద్రంలో మెట్టుగడ్డ అంధుల పాఠశాలలో నాయకులు కేక్‌కట్ చేశారు. పండ్లు పంపిణీ చేశారు. నాయకులు బి.ప్రశాంత్, ఏసుదాస్, చంద్రశేఖర్, రాఘవేంద్ర యాదవ్, కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

భూత్పూర్‌లో ఎమ్మెల్యే జి. మధుసుదన్‌రెడ్డి ఆధ్వర్యంలో సోనియా గాంధీ చిత్ర పటానికి పాలభిషేకం చేశారు. అనంతరం కేక్ కట్ చేశారు.

మహమ్మదాబాద్‌లో మండలాధ్యక్షుడు కేఎం నారాయణ, డీసీసీ ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ శాంతి తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్‌లో ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు తిరుపతి, హరిసింగ్, శంకర్ నాయక్, వెంటక్ రెడ్డి పాల్గొన్నారు.

అడ్డాకుల, మూసాపేట మండలాల్లో శెట్టిశేఖర్, బగ్గి కృష్ణయ్య, గోవర్ధన్, సంతోషి, సత్యం, ఎన్‌టీగౌడ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

హన్వాడలో మండల అధ్యక్షుడు కృష్ణయ్యయాదవ్, నాయకులు కృష్ణయ్య, యాదవరెడ్డి, రఘుపతి రెడ్డి పాల్గొన్నారు.

కోయిల్‌కొండలో బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు వై.విద్యాసాగర్, మండలఅధ్యక్షుడు జి.రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

జడ్చర్లలో సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. సింగిల్‌విండో మాజీ చైర్మన్ బాల్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ రాజేందర్‌గౌడ్, రవితేజ, నారాయణ ఉన్నారు.

కొకుంట్లలో అరవింద్‌రెడ్డి, కిషన్‌రావు, రాఘవేందర్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గండేడ్‌లో మండల అధ్యక్షుడు జితేందర్‌రెడ్డి తదితరులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పండ్లు పంపిణీ చేశారు. వెన్నాచేడ్ సర్పంచ్ పుల్లారెడ్డి, ఎస్సీసెల్ అధ్యక్షుడు ఆశన్న తదితరులు ఉన్నారు.



రాజాపూర్ మండల కేంద్రంలో..

రాజాపూర్‌లో నాయకులు నరహరి, గోవర్దన్‌రెడ్డి, రమణ, యాదయ్య, కృష్ణయ్య, తఖీబాబా, నసీర్ పాల్గొన్నారు.

దేవరకద్ర మండల కేంద్రంలో అధ్యక్షుడు అంజిల్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ లక్ష్మీకాంత్‌రెడ్డి నాయకులు పాల్గొన్నారు.

నవాబుపేటలో జిల్లా ఉపాధ్యక్షుడు రంగారావు, ప్రధానకార్యదర్శి బంగ్లారవి, మండల అధ్యక్షుడు రాంచంద్రయ్య నాయకులు పాల్గొన్నారు.

చిన్నవడ్డేమాన్, చిన్నచింతకుంటల్లో మండల అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు వెంకటేష్ పాల్గొన్నారు.